మహబూబ్‌నగర్

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## వైఎస్ షర్మిలను కలిసిన సరోజ్‌రెడ్డి

**దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌టీపి అధినేత్రి వైఎస్‌షర్మిలమ్మను శుక్రవారం ఆ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు,దేవరకద్ర నియోజకవర్గ కో ఆర్డినేటర్ మందడి సరోజ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాలో వైఎస్ఆర్‌టీపీ చేపడుతున్న కార్యక్రమాలను ఆమెకు సరోజ్‌రెడ్డి వివరించారు. అలాగే పలు సమస్యలను కూడ ఆమె దృష్టికి తీసుకవచ్చారు.



వైఎస్‌షర్మిలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సరోజ్‌రెడ్డి

## వార్డును సుందర్బంగా తీర్చిదిద్దుతా

**కల్వకుర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాటిలోని 17వ వార్డును అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు 17వ వార్డులలో రెండు చోట్ల దెబ్బతిన్న మురుగు కాల్వలకు శుక్రవారం వార్డు కౌన్సిలర్ తన స్వంత నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి చేయించారు. సమస్య తెలిసిన వెంటనే తన స్వంత నిధులతో పరిష్కరించిన కౌన్సిలర్ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవరకద్ర మార్కెట్ ధరలు

**దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవ సాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 1294 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికితీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ. 1882 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ. 1600 ధర పలికింది. అలాగే 380 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1779 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1583 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# మిల్లులోనే ధాన్యం

- యాసంగి, వానాకాలం ప్యాడీ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం
- రాష్ట్రం స్పందిచదు..కేంద్రం పట్టించుకోదు..!
- పెండింగ్‌లో గతేడాది సీజన్ ధాన్యం
- నూక శాతం రిపోర్టు ఇవ్వని నిపుణుల కమిటీ



మిల్లుల్లో పేరుకుపోయిన వరిధాన్యం

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 04 ప్రభాతవార్త:** గతేడాది యాసంగి, వానాకాలం ధాన్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇటు స్టేట్, అటు సెంట్రల్ గవర్నమెంటు లు పట్టించుకోకపోవడంతో ధాన్యం మిల్లులోనే ఉండిపోయింది. 2021-22 వానాకాలం, యాసంఇ సీజన్లలో వచ్చిన 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పెండింగ్ లోనే ఉన్నది. ఇక ఈ ఏడాది వానాకాలం సీజన్ ధాన్యం కోటి మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఉన్న ధాన్యంతోనే మిల్లులు నిండిపోగా.. వచ్చే దాన్యం ఎక్కడ పెడతారని రైతులు, పలు సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాలను విమర్శిస్తున్నారు.

**ఇంకా రాని నూకశాతం..!**

యాసంగి ధాన్యం సీఎంఆర్‌లో ఎఫ్‌సీఐ విధించిన కోరీలతో కొనుగోళ్లపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. కేంద్ర ఆహార సంస్థ బా యిల్డ్ ధాన్యాన్ని నిరాకరించిన నేపథ్యంలో అసలు యాసంగి ధాన్యంలో సాధారణ మిల్లింగ్ చేస్తే ఎంత మేర నూక శాతం వస్తుందనే వివరాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మైసూరు సీఎఫ్‌టీఆర్ఐ బృందానికి బాధ్యత అప్పగించింది. మైసూర్‌లోని మిలులలతో పాటు రాష్ట్రంలోని పలు మిల్లుల్లో పలు దఫాలుగా టెస్ట్ చేసిన బృందం ప్రాథమికంగా ఓ నివేదికను సర్కారుకు సమర్పించినట్టు తెలిసింది. దీనిపై ప్రభుత్వం స్పందిం చలేదని తెలుస్తుంది. రిపోర్టుతో సంబంధం లేకుండా మిల్లర్లు మాత్రం యాసంగి ధాన్యంలో క్వింటాకు 55 కిలోల బియ్యాన్ని అందించటగలమని, అంతకంటే ఎక్కువ ఇవ్వాలంటే తాము నష్టపోవాల్సి వస్తుందని, ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని కుండబద్దలు కొట్టారు.

**వానాకాలం పై మిల్లర్లు హ్యాపీ...**

వానాకాలం ధాన్యానికి కేంద్రం ఇంకా గడువు పొడగించలేదు. దీంతో మిల్లర్లు హ్యాపీగా ఉన్నట్లు తెలుస్తుంది. ధాన్యాన్ని తమ సొంత వ్యాపారాలకు వినియోగంచుకున్న నేపథ్యంలో గడువులోగా ఇవ్వ లేకపోయారన్న విమర్శలు వస్తుండగా, ఇప్పటికిప్పుటు ధాన్యం ఇచ్చేందుకు అవకాశం లేదు. దీంతో గడువు పెంచకపోవడంపై మిల్ల ర్లకు కొంత ఉపశమనం లభించినట్లు తెలుస్తుంది.

**యాసంగి 50లక్షలు, వానాకాలం 20లక్షల టన్నులు**

రాష్ట్రంలో ప్రతి ఏడాది దాన్యం దిగుబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో యాసంగి ధాన్యానికి బాయిల్, రారైస్ చిక్కుముడి ఏర్పడింది. మరో వైపు వానాకాలం ధాన్యానికి సీఎంఆర్ గడువును కేంద్రం పొడగించలేదు. గతేడాది వానాకాలం ధాన్యంలో 20లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ గడువు పొడగించడంతో పెండింగ్ లోనే ఉన్నాయి. యాసంగిలో వచ్చిన 50లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం పై ఏర్పడిన రా, బాయిల్డ్ ప్రతిష్టంబన ఇంకా తేల్చలేదు. ఫలితంగా ఈ రెండు సీజన్ ల ధాన్యం ఎక్కువ మొత్తం మిల్లులోనే మగ్గుతుంది.



వాసవిమాత ఆలయంలో కలశపూజలు చేస్తున్న భక్తులు

## ఘనంగా శుద్ధ ఏకాదశి పర్వదిన వేడుకలు

**-వైభవంగా శ్రీకృష్ణుడికి ద్రవ్యాభిషేకం**

**దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానికి శ్రీ వాసవీ కన్యకాసపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శుద్ధ ఏకాదశి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పూజారి హరిశంకరశర్మ అధ్వర ంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మిణీ సత్యభామ సహిత శ్రీకృష్ణ పరమాత్మ స్వామివారికి ద్రవ్యాభిషేకం పూజా కార్య క్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. అలాగే శ్రీ వెంకటేశ్వరస్వామికి విశేష పంచామృతా భిషేకం పూజా కార్యక్రమాన్ని కూడ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 108 మంది సుమంగళి మహిళలచేత నవనీత ఘటాభిషేకం పూజా కార్యక్రమాన్ని కూడ సాప్రదాయరీతిలో ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. విశేష దినోత్సవం సందర్బంగా శ్రీ వాసవిమాత అమ్మవారికి వెండి కవ ఛ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీకృష్ణుడితో పాటు వెంకటేశ్వరస్వామి దేవతామూర్తులను శోభాయమానంగా అలంకరించారు.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,మహిళా అధ్యక్షురాలు మంజులరాణిలతో పాటు స్థానిక ఆర్యవేశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే మంజూరు చేయాలి

**-కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య**

**కల్వకుర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే మంజూరు చేయాలని కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయకుండా తాత్సరం చేస్తుందన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 9 నెలల నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఖాతాల్లో జమ కావడం లేదన ఆనరు. దీంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ఏ విధంగా ముందుకు సాగుతుందని ఆయన వాపోయారు. నిధుల జమ కోసం ప్రత్యేక ఖాతాలను తెరిచిన నేటికి మోక్షం లభించడం లేదని, సర్పంచ్‌ల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు కూడా ఖాతాలో జమ కావడం లేదని, దీంతో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు, మధ్య, దిగువ గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఫైనాన్స్, మల్టీపర్పస్ జీతాలతో పాటు తదితర ఖర్చులు, నిర్వహణ భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పట్ల నిర్లక్ష్య ధోరణిని వీడి, వెంటనే పబ్లిక్ ఫైనాన్స్ మెనేజ్‌మెంట్ సంస్థను అమలు పరచాలని సూచించారు. లేదంటే సర్పంచ్‌ల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య హెచ్చరించారు.



వెంకటమ్మకు నివాళులు అర్పిస్తున్న మంత్రి,ఎమ్మెల్యే

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాతృమూర్తికి నివాళి

**దేవరకద్ర,నవంబరు 04 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్ మాతృమూర్తి భుజగౌని వెంకటమ్మకు శుక్రవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు ఘనంగా నివాళులు అర్పించారు. మహబూబ్‌నగర్ మండలం కోడూర్‌లో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్ మాతృమూర్తి భుజగౌని వెంకటమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్,దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్ళి ఆమె పార్థీవదేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్ కుటుంబసభ్యులను వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

**ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, నవంబర్ 04, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, ఎంపీపీ విజయ జైపాల్ నాయక్, సర్పంచ్ ఉప్పు అపర్ణ తిర్మల్‌రావులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలాభివృద్ధికై అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం దళితబంధు క్రింద మంజూరైన లబ్ధిదారుడికి కారును అందించారు. బొల్లంపల్లి నుంచి గానుగట్టు తాండ మధ్య ఉన్న వంతెన నిర్మాణాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన నివేధిక అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఉప సర్పంచ్ రాజునాయక్, నాయకులు అలీ, రాజుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## కస్తూర్బాలో పారిశుధ్య పనులు చేపడతాం

**ఎంపీడీఓ అబ్జలుద్దీన్**

**పెద్దమందడి,నవంబర్ 04 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పారిశుధ్య పనులను చేపట్టనున్నట్లు ఎంపీడీఓ అబ్జలుద్దీన్ తెలిపారు.శుక్రవారం పాఠశాల ఆవరణలోకి పాము రావడంతో ఎస్ఓ లక్ష్మీదేవమ్మ ఎంపీడీఓ అబ్జలుద్దీన్, స్థానిక సర్పంచ్ వెంకటస్వామి కి సమాచారం అందించారు. వెంటనే వారు పాఠశాలకు వచ్చి పరిసరాలను పరిశీలించారు. పాఠశాల భవనం లోని కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయడంతో పాటు గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల మైదానంలో మొత్తం పరిచేందుకు చర్యలు తీసుకుంటామని ఒకటి రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఎంపీడీఓ తెలిపారు. డీఈఓ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలను సందర్శించి అవసరమైన పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో భోజనాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.



జస్టిస్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందిస్తున్న మక్తల్ బార్ అసోసియేషన్ సభ్యులు

## మక్తల్‌లో మంజూరైన కోర్టును వెంటనే ప్రారంభించాలి

**మక్తల్,నవంబర్ 04 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన కోర్టు సముదాయాన్ని వెంటనే ప్రారంభించాలని జస్టిస్ లక్ష్మణ్ మెజిస్ట్రేట్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భారత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మక్తల్ తాలూకా నాగనూర్ కృష్ణ నర్వ ఉట్కూరు మండలాలను కలిగి ఉన్నాయని భౌగోళికంగా విస్తీర్ణంలో కూడా చాలా పెద్దగా ఉన్నాయని దాదాపు 117 రెవెన్యూ గ్రామాలకు కలవని 5పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కూడా క్రైమ్ రేటు కూడా అధికంగా ఉందని ఈ ప్రాంతంలో రైల్వే అక్సెప్షన్స్ గా ఉన్నాయని హైవే ఉండడం వల్ల కూడా మోటర్ వాహన ప్రమాదాలు కూడా అధికంగా సంభవిస్తుంటాయని కాబట్టి ఇక్కడ ప్రభుత్వం మంజూరు చేసిన కోర్టును వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని మక్తల్ బార్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, సురేందర్, దత్తాత్రేయ, నరేంద్ర సాగర్, రామ్మోహన్, రూమాండ్ల, రాజశేఖర్, మోహన్ యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలి

**మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్**



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్

**వనపర్తి టౌన్,నవంబర్ 04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్లగుట్ట ప్రాంతం 7వ వార్డులో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. సిబ్బందిని పిలిపించి ప్రజా అవసరాలకు అనుగుణంగా తగు సూచనలు చేసి మార్గనిర్దేషణం చేశారు. అలాగే పాత బజార్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు పెండింగ్ పనులను స్థానికులతో కలిసి చర్చించి సమస్యల పరిష్కారాన్ని గుర్తించడం జరిగింది. ఆయన వెంట వనపర్తి టీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు, సునీల్ వాల్మీకి, టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నీలస్వామి, కాంట్రాక్టర్ ఎర్ర శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, నాయకులు గిరి, రామస్వామి, రవి ప్రశాంత్, శ్రావణ్, రాఘవేందర్ నాయుడు, కౌన్సిలర్ నక్క రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులు నాణ్యతగా చేపట్టాలి

**మండల ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి**

**పెద్దమందడి,నవంబర్ 04 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని బలిజపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న భవన నిర్మాణ పనులను ఎంపీడీఓ అబ్జలుద్దీన్, ఎంఈఓ జయశంకర్ లతో కలిసి పరిశీలించారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వంట ఏజెన్సీలను, ఉపాధ్యాయులను ఆయన కోరారు. పాఠశాలలో కొనసాగుతున్న సమ్మేటివ్ పరీక్షలను పరిశీలించారు.



కొనసాగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రఘునాథ్‌రెడ్డి



అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## మన ఊరు మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 04 ప్రభాతవార్త:** మన ఊరు మన బడిలో భాగంగా పాఠశాలలకు మౌళిక సదుపాయాలు కల్పన పనులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష హెచ్చరించారు. శుక్రవారం నారాయణపేట మండలంలో పలు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రసాథమిక కేంద్రాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ దగ్గర ఉన్న ప్రాథమిక పాఠశాల, బజాపూర్ మండల ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాల, భైరమకొండ ప్రాథమికోన్నత పాఠశాల, బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, బజాపూర్ మండల ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల, శర్నపల్లి, అమ్మిరెడ్డి పల్లి, బొమ్మన్‌పాడు, బండగొండ, కోటకొండ గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను, భైరమకొండ, కోటకొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పనులను పర్యవేక్షించారు. చాలా చోట్ల పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యుత్ లైటింగ్, ఫ్యాన్ ఏర్పాటు చేయడం తాగు నీరు కు సంపులు ఏర్పాటు, మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగింది. కానీ ఇంకా కొన్ని చోట్ల కనీస మౌళిక సదుపాయాల పనులు ఇంకా ప్రారంభంకాలేదన్నారు. కొంత అడ్వాన్సు నిధులు విడుదల చేసినప్పటికీ ఇంకా పనులు ప్రారంభించకపోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మన్‌పాడు, కోటకొండ లో ఇంకా పనులు ప్రారంభించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం లోపు పనులు ప్రారంభించిన చోట త్వరితగతిన పూర్తి చేయాలని నవంబర్ మాసానంతరం పెయింటింగ్ తో సహా పూర్తి కావాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, మరుగు దొడ్లు, మంచినీటి సౌకర్యం, పెయింటింగ్ వంటి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా పరిపాలన అనుమతులు అవసరముంటే తనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలన్నారు. చేసిన పనులకు వెనువెంటనే ఎంబీలు రాసి ఎఫ్‌టీఓలు అప్లోడ్ చేయాలని ఆదేశింఆరు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. పౌష్టికాహార లోపంతో సామ్యాం పిల్లలు ఎవరైనా ఉన్నారని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రజల నమ్మకాన్ని చురగొనాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్యం, మందులు సదుపాయాలు ఉంటాయని అనిపిస్తే రోగులు ఖచ్చితంగా ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా పీహెచ్‌సీ సెంటర్ కే వస్తారన్నారు. కోటకొండ పీహెచ్‌సీ లో గతనెల కేవలం 4 ప్రసవాలు మాత్రమే జరగడం పై కలె క్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 17మంది సిబ్బంది ఉన్న పీహెచ్‌సీ లో నెలకు 4ప్రసవా లు, రోజుకు 29 ఓపీ లు రావడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట విద్యాశాఖ ఉప కార్యనిర్వహక ఇంజనీరు రాంచందర్, డీభాస్కర్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఏఈ నర్సింగ్ రావు, సర్పంచులు, హెడ్‌మాస్టర్లు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించని ప్రభుత్వం

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి**



రాజపేటలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరమేశ్వరాచారి

**వనపర్తి రూరల్,నవంబర్ 04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మండల పరిధిలో గల రాజపేట గ్రామం దగ్గర గల వరి కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి సందర్శించారు. ఈ సందర్బంగా పరమేశ్వచారి మాట్లాడుతూ రైతులు రాజపేట వరి కొనుగోలు కేంద్రం దగ్గర వడ్లు తీసుకువచ్చి సుమారు 10రోజులు గడుస్తున్న ఇంతవరకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం లేదని ఆయన అన్నారు. ఈవిషయం పై రాజనగరం సింగిల్‌విండో చైర్మెన్ విజయ్ కుమార్ ను ఫోన్ లో సంప్రదిస్తే 10వ తేదీ లోపల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరగకుండా చూడాలని గన్నీ బ్యాగుల, సమస్య లేకుండా చూడాలని రైతులకు తాళ్ల తరుగు పేరుతో తరుగు తీయకుండా చూడాలని రైతుల దగ్గర నుంచి సకాలంలో వరి కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేష్, కిషన్ నాయక్, పూల్యా నాయక్, భద్రమ్మ, సుజాత, శివమ్మ, శంకరమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్**

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 04 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో దొరెలపల్లి,పల్లేర్ల, నందిపాడ్, లక్కాయిపాడ్, చాపన్ చేర్వు తాండ తదితర గ్రామాల్లో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పాసుపుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా చేపట్టారు. ధర్నా ను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి 3ఎకరాల భూమిని సాగుభూమి ఇస్తానని దళితులను మోసం చేసిందన్నారు.పేదల సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా పేదల భూములకు గుంజుకుంటుందని విమర్శించారు. మండలంలో దోరెపల్లి, ఖజీపూర్, పల్లేర్ల తదితర గ్రామాల్లో 50,60 ఏళ్లగా భూములు కాస్తూ చేస్తున్న పట్టాలు లేని కారణంగా రైతులకు రైతు బంధు, భీమా, బ్యాంకు రుణాలు అందడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామాలలో పరిశీలించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్ఆర్ఓ కు డిమాండ్ లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, సాధు, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ హన్మంతు, ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం జిల్లా కార్యదర్శి భింశప్ప, నందిపాడ్ హన్మంతు,టోన్య నాయక్, రైతులు కృష్ణయ్య, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




తహసిల్దార్‌కు వినతి అందిస్తున్న రైతు సంఘం నాయకులు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కీర్తన హనుమంతరావు

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : సర్పంచ్

**శివ్వంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమంతోపాటు ప్రజల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ సర్పంచి కల్లూరి కీర్తనహనుమంతరావు అన్నారు. శుక్రవారం ఏదుల్లాపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త నాయకత్వంలో గ్రామ పంచాయితీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఉప సర్పంచి కల్లూరి పాండురంగం, వార్డు సభ్యులు భూరెడ్డి పద్మా వెంకట్‌రెడ్డి, వెలుగు సీసీ కల్లూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలో నేడు ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ తెలిపారు. నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంబిస్తారని తెలిపారు. మొదట నర్సాపూర్‌లో ప్రారంభించగా తుజాల్‌పూర్, తిర్మలాపూర్, పెద్దచింతకుంట, ఆద్మాపూర్, నాగులపల్లి, ఇబ్రాహీంబాద్, కాగజ్‌మద్దూర్, నత్నాయపల్లి, ఆవంచ, ఎల్లాపూర్, రుస్తుంపేట్, చిప్పల్‌తుర్తి, అచ్చంపేట్, అమ్మద్‌నగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంబిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ సూచించారు. ఈ ప్రారంభోత్సవాలకు సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధుల, నాయకుల, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని రాజుయాదవ్ కోరారు.

## గ్రామానికి వచ్చిన నిధుల వివరాలు ఇవ్వాలి


పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తును అందజేస్తున్న బీజేపీ నాయకులు

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు పంచాయతీ కార్యదర్శిని కలిసి గ్రామానికి 2014-15 ఆర్థిక సంవత్సరంనుండి జూన్ 30, 2022 వరకు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు, కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లులు, మొత్తం విలువ, చెల్లించాల్సిన బకాయిల మొత్తం విలువ, సంవత్సరం వారీగా వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత


రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో కళాశాత నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని పొడిచానుపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ అందచేస్తున్న సేవలను కళాజాత ద్వార గ్రామస్థులకు వివరించారు. బ్యాంక్ అభివృద్ధి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు వేణుగోపాల్‌రావు, కిరణ్‌కుమార్, మనోహర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంసన్‌రెడ్డి, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మానందాశ్రమంలో చాతుర్మాస్య ఉత్సవాలు

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలోగల ఆత్మానందాశ్రమంలో 48వ చాతుర్మాస్య శతకోటి శ్రీరామ తారక మహామంత్ర జప యజ్ఞ పరిసమాప్తి ఉత్సవాలను శుక్రవారం ఆత్మానందాశ్రమ పీఠాధిపతి ఉత్సవాలు 4 వ తేదీనుండి 7 వ తేదీ వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం సుప్రభాత సేవా గణపతిపూజ, గురుపూజ,గోపూజ, శ్రీలక్ష్మినరసింహ్మాస్వామికి అభిషేకం, హారతి, పుణ్యావాచనమ్, అఖండ దీప స్థాపన, దేవాతా ఆహ్వానమ్,అగ్ని ప్రతిష్ట, శ్రీరామమూల మహామంత్ర మహాయాగం, రాజోపచారపూజ, మంత్ర పుష్పం వంటి ప్రత్యేక పూజలను పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ బృందం నిర్వహించింది. ఉత్సవాలకు పరిసరా గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆభగవంతుడి కృపకు పాత్రులై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఇండియన్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాయిచంద్

**నిజాంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడుగా నిజాంపేట మండల కేంద్రా నికి చెందిన చెర్వెరాల సాయిచంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాయి చంద్‌ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు అబయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివకుమార్ నియామక పత్రాన్ని అంజేశారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించడంపై సాయిచంద్ జాతీయ, రాష్ట్ర సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు దళారులకు ధాన్యం అమ్మొద్దు : ఎంపిపి

**నిజాంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల పరిధిలోని నిజాంపేట, కల్వకుంట, రజాక్‌పల్లి, బచ్చురాజ్‌పల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున క్వింటాల్ ధాన్యానికి అందిస్తున్నారని, ప్రజలు తమ ధాన్నాన్ని ఆరబెట్టి తేమశాతం మరియు పొల్లు లేకుండా తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నిజాంపేట, కల్వకుంట పీఏసీఎస్ చైర్మెన్‌లు బాపురెడ్డి,అందె కొండల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు సునీత, అనూష లక్ష్మీనరసింహులు, లహరి కృష్ణారెడ్డి, మల్లేశం, అబ్దుల్, కొమ్మాట సత్యనారాయణ, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.


నిజాంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిద్ధరాములు

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటలకు మద్దతు ధర

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి, జంబికుంట, రామోజిపల్లి, వీరోజిపల్లి, జుక్కల్, శివ్వాయిపల్లి, బూర్గుపల్లి, గొట్టిముక్కుల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 కనీస మద్దతు ధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. అహర్నిషలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్‌గౌడ్, నాయకులు విగ్రమ్ వేణుగోపాల్‌గౌడ్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నేతలు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్‌ఎఫ్ఐ ధర్నా నిర్వహించింది. ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక హాస్టళ్ళలో పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటేన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు, ప్రైవేటు స్కూళ్లల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనిని అరికట్టాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కరించకుంటే సిఎం కెసిఆర్ ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్‌లైన్‌లపై అవగాహన

**కొల్చారం, నవంబర్ 4ప్రభాతవార్త:** మెదక్‌జిల్లా మహిళ,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యతిరాజవల్లి అధ్యక్షతన మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల హెల్ప్‌లైన్‌ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కేంద్రం జిల్లా అధికారి సంతోష మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలు, బాల్య వివాహాలు, పనిచేసే చోట లైంగిక వేధింపుల గురించి వివరించారు. జాతీయ వయోవృద్ధుల హెల్ప్‌లైన్ క్షేత్రస్థాయి అధికారి బాలరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎలాంటి వేధింపులకు గురైన వయోవృద్ధుల హెల్ప్‌లైన్ నెంబర్ 1467కి కాల్ చేస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, అలాగే ఈ హెల్ప్‌లైన్ ద్వారా నిరాశ్రయ వృద్ధులకు ఆదరణ, వేధింపులకు గురవుతున్న పెద్దల సంరక్షణ, మానసిక భావోద్వేగాలకు సలహా, సూచనలు, చట్టపరమైన మార్గదర్శకత్వం, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు, కాలక్షేప కేంద్రాల గురించి సమాచారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థానాలకు ఎదగాలని తాళ్లపల్లి రాజశేఖర్ స్వచ్ఛంద సంస్థ అధినేత తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టపడాలని, విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యసాధనలో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఖాజాపూర్ గ్రామంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోగుల రాజు, ఆకుల రాజు, మేడి స్వామి, వనం నర్సింలు, నరేందర్‌రెడ్డి, సురేష్ గౌడ్, సయ్యద్, దశరథం,మధు, రాజు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బందెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలతో రైతులకు లాభం

**చిన్నశంకరంపేట,నవంబర్ 4, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు మద్దతు ధర అందించి ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలతో రైతులకు లాభం చేకూరుతుందని మదూర్ సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధి మాందాపూర్ తండా, చెన్నాయలిపల్లి, మిర్జాపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కామారం గ్రామంలో కూడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏవో ప్రవిణ్, సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచులు శారద, బాలమణి, శ్రీనివాస్‌రెడ్డి, పూలపల్లి యాదగిరి యాదవ్, ఎంపిటీసీ చంద్రం ప్రసాద్‌గౌడ్,నాయకులు బోయిని ప్రభాకర్,సుధాకర్, సంగని సంజీవులు తదితరులు పాల్గొన్నారు.


మాందాపూర్ తండాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న మన్నె బాలస్వామి

## ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

### టిఆర్‌ఎస్ కెవి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె బాలస్వామి

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం అని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె బాలస్వామి అన్నారు. శుక్రవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అందించే సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన అవసరం అని, ఇతర రాష్ట్రాల నుండి పనిచేసె కార్మికులకు కూడ కనీస అవగాహన లేదన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్మికుల గురించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినప్పటికి వాటిపై అవగాహన లేదని, కార్మికులకు సంక్షేమ పథకాల గురించి వివరించడానికి మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కార్మిక మహసభను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సభ రాష్ట్ర నాయకుల సమక్షంలో జరుగుతుందని, కావున ఈ సభకు, అసంఘటిత రంగాల కార్మికులు హజరై కార్మికులకు అవగాహన కల్పించాలని కోరారు.

## త్వరలో ఆర్టీసి ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభం


మాట్లాడుతున్న డిపో మేనేజర్ రవిచందర్

**నర్సాపూర్, నవంబర్ 4 ప్రభాతవార్త:** టిఎస్ ఆర్టీసి నర్సాపూర్ డిపో అధ్వర్యంలో త్వరలో పెట్రోల్ బంక్‌ను ప్రారంబించనున్నట్లు మెదక్ డిపో మేనేజర్, నర్సాపూర్ డిపో ఇంచార్జి రవిచందర్ తెలిపారు.శుక్రవారం నర్సాపూర్‌లోఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్ ఆర్టీసి డిపో పక్కన గల స్థలంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయగా త్వరలోస్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించనున్నట్లు తెలిపారు.ఈ పెట్రోల్ బంక్‌లో నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ లను ఎటువంటి అవక తవకలు లేకుండా విక్రయించనున్నట్లు తెలిపారు. ఈమేరకు స్థానిక ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్బంగా డిపోను సందర్శించి బస్ ల సర్వీస్ వివరాలను మేనేజర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, మరింత ఆదాయం వచ్చి రాష్ట్రంలోనే ఆర్టీసి డిపోల లాబాల్లోనే ముందుండే విదంగ ఆకార్మికులు పనిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డిపో ఇంచార్జి నరేందర్, ఎమ్ఎఫ్ తిరుమలేష్, కంట్రోలర్ షాకయ్య, శ్యామ్‌సుందర్, సిస్టమ్ సూపర్ వైజర్ వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిని వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ విజయ్

## మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా

### -మెదక్ రూరల్ సిఐ విజయ్

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా తప్పదని మెదక్ రూరల్ సీఐ విజయ్ అన్నారు. కొల్చారం మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిని 35 మందిని శుక్రవారం మెదక్ కోర్టుకు తరలించారు. వారికి మెదక్ రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులకోసమైనా మద్యం తాగకుండా వాహనాలు నడపాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** వివాహిత అదృశ్యమైన సంఘటన మండల పరిధి గవ్వలపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఓ మహిళ(20)ను 10 నెలల క్రితం మెదక్ మండల రాస్‌పల్లి గ్రామానికి చెందిన యువకునికి ఇచ్చి వివాహం చేశారు. అక్టోబర్ 30న ఉదయం తల్లితండ్రులకు వద్దకు వెళ్లిన వివాహిత రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రించింది. మరుసటి రోజు ఉదయం లేచి చూసేసరికి కూతురు కనిపించలేదు. చుట్టు పక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా మహిళ ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మాట్లాడుతున్న శ్రీధర్

## కెమికల్ ఇంజనీర్లకు మంచి భవిష్యత్తు

### ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** కెమికల్ ఇంజనీర్లకు దేశ విదేశాల్లో మంచి భవిష్యత్తు ఉందని హైదరాబాద్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ అన్నారు. గురువారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ కెమికల్ బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ సదస్సును నిర్వహించారు. సదస్సుకు వివిధ పరిశ్రమల, విద్యాసంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్బంగా శ్రీధర్ మాట్లాడుతూ కెమికల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. గౌరవ అతిథి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను. ఇష్టంగా నేర్చుకోవాలన్నారు. విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీకంట దిండ రవిశంకర్‌చౌదారి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, కెమికల్ హెచ్‌ఓడి డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో కౌడిపల్లి డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని పార్టీ బ్లాక్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. భారత్ జోడోయాత్ర శనివారం ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూరు నుండి పెద్దాపూర్ వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం రాహుల్‌గాంధీ ప్రసంగించనున్నారని తెలిపారు. అన్నివర్గాలను, మతాలను ఏకం చేసేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికే రాహుల్ గాంధీ ఈ యాత్రను చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ రావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## హమాలీల నియామకానికి ఎమ్మెల్యే హామీ

### -ఉద్యమ కమిటీ అధ్యక్షుడు పుల్లబోయిన మల్లేష్


ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వినతిపత్రం అదజేస్తున్న నిరుద్యోగ యువకులు

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండలంలోని చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపోలో 100 మంది హమాలీల నియామకానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉద్యమ కమిటీ అధ్యక్షులు పుల్లబోయిన మల్లేష్, కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, సోమ నర్సింలులు తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఆయన స్వగృహంలో చిన్నఘనపూర్‌కు చెందిన రెండు వందల మంది నిరుద్యోగ యువకులు కలవగా ఆయన అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఐఎంఎల్ డిపోలో పనిభారం ఎక్కువగా ఉన్నందున కొత్త హమాలీలను నియమించుకోవాలని సూచించగా, అందుకు అదనపు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు, గ్రామస్థులు ఉన్నారు.

## అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగు విధానం పై క్షేత్రప్రదర్శన

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన నక్కసంజీవ్ ఈనే రైతు అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగుచేసిన విధానంను గురించి రైతులకు వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో బాగంగా రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు పత్తి సాగులో కొత్త పద్ధతి అయినటువంటి అధిక సాంద్రత విధానంలో పత్తిపంట వేయడం ద్వారా పంట దిగుబడి పెరగడంతోపాటు అధిక లాభాలు ఉన్నాయని తెలిపారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌కు అభినందనలు తెలిపిన తెలుగు యువత నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త:** టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కాసాని జ్ఞానేశ్వర్‌కు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌చందర్‌రావు, నాయకులు స్నేహిత్, సురేష్, రాకేష్‌లు అభినందనలు తెలిపారు. తెలుగు దేశం పార్టీకి తెలంగాణలో తిరిగి పునర్వైభవం తీసుకురావడానికి నిర్దేశం చిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్బంగా వారు పేర్కొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయం 7వ వార్షికోత్సవం

**వెల్దుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని 44వ జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీలక్ష్మీగణపతి, దత్తాత్రేయ, ఆంజనేయ సహిత సాయినాథ సప్తమ వార్షికోత్సవాన్ని సాయి సేవా సమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6.15 గంటల నుండి మంగళ వాయిద్యాలతో స్వస్తివచనంతో విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. పంచాంగ శ్రవణం, అఖండ దీపారాధన, నవగ్రహాలతో పాటు గణపతి హోమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి 108 కలశాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా హారతి, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటల నుండి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని మహా మంగళ ప్రద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, మంత్రపుష్పం, అనంతరం స్వామి వారికి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబాకు పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా మాలలు ధరించిన భక్తులు పాల్గొని అక్కడికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.


సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

### రామాయంపేట సొసైటీ చైర్మన్ చంద్రం

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. శుక్రవారం కాట్రియాల, కిషన్‌తాండా, సుతార్‌పల్లి గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం దళారుల చేతికి అందకుండా చేసేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మైలారం శ్యాములు, సుభాష్‌రాథోడ్, రాగి సంధ్య ఉమామహేశ్వర్, కాట్రియాల ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్, ఎంపిటీసీ బుజ్జి దేవేందర్, సొసైటి సీఈవో పుట్టి నర్సింలు (గజ్వెల్), నాయకులు బిక్షపతి, వెంకట్, రామ్‌నాయక్, కొప్పుల రాజయ్య, వార్డు సభ్యులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఏసిఎస్ చైర్మన్ చంద్రం,సర్పంచ్ శ్యాములు

**ఝాన్సీలింగాపూర్‌లో...**

మండలపరిధిలోని ఝాన్సీ లింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పంబల్ల జ్యోతి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానెగల్ల రామకిష్టయ్య, చాకలి పోచయ్య, సంజీవరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో చైన్ స్నాచింగ్

**వెల్దుర్తి, నవంబర్4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం ఓ మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు పుస్తెల తాడును లాకెళ్లాడు. బాధితులు అతడిని వెంబడించగా కొద్ది దూరం వెళ్లిన తరువాత గొలుసును పారేసి పరారైనట్లు తెలిపారు. ఈ విషయమై బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కులకు చెందిన సునీత, అక్క కొడుకు రవి కలిసి చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామానికి వెళ్తున్నామన్నారు. ఈ క్రమంలో వెల్దుర్తిలోని బండకుంట ముందు నుండి వెళ్తుండగా వారిని గుర్తు తెలియని దుండగుడు వెంబడించడం జరిగిందన్నారు. బైక్‌ను స్లో చేయగానే వెనకాల నుండి బైక్‌పై వచ్చిన వ్యక్తి పుస్తెల తాడును లాకెళ్లడం జరిగిందని పోలీసులకు తెలిపారు. బాధితురాలు అనిత ఫిర్యాదు మేరకు తూప్రాన్ సీఐ శ్రీధర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**చిన్నకోడూరు(సిద్దిపేట), నవంబర్ 4, (ప్రభాతవార్త):** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకోడూరు, మేడిపల్లి, అనంతసాగర్ గ్రామాల్లో ఐకేపి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్డిఓ పిడి గోపాల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2060, బి గ్రేడ్‌కు రూ. 2040 మద్దతు ధర చెల్లిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి డిఎం హరీష్, ఎంపిపిమాణిక్య రెడ్డి, ఉపాధ్యక్షుడు పాపయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొండం కవిత రవిందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు, సదానందం గౌడ్, సర్పంచులు బట్టు లింగం, నరితాసంపత్, చామకూర విజయ లింగం, రైతు బంధు జిల్లా సభ్యులు వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎబివిపి నగర కార్యదర్శిగా సావుల ఆదిత్య



నూతన కార్యవర్గం

**హుస్నాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా రెండోసారి సావుల ఆదిత్య, ఉప కార్యదర్శులుగా చరణ్, సాయికిరణ్, రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా రాకేష్, సాయినిఖిల్, సూర్యతేజ, సోషల్ మీడియా కన్వీనర్‌గా అభినవ్, కన్వీనర్‌గా సంజీవ , సందీపని, రాజు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శివకుమార్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు విద్య అందకుండా ప్రభుత్వాల కుట్ర

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్**



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జనార్ధన్

**చేర్యాల, నవంబరు 4,ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు విద్య అందకుండా కుట్ర చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ అన్నారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా చేర్యాలలో ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జనార్ధన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తూ విద్యను కాషాయికరణ, కార్పొరేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేశంలో నూతన విద్యా విధానం పేరుతో పేదలు విద్యకు దూరం కావాల్సిన దుస్థితి వస్తోందన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ విషయానికి వస్తే ఎన్నికల సమయంలో విద్యార్థులకు కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించి విద్యార్థులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చేర్యాల మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బైకాని ప్రకాష్, బంగారు ప్రేమ్‌తోపాటు 17 మంది మండల కమిటిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగెం మధు,రాష్ట్ర మాజీ నాయకులు అందె అశోక్, చేర్యాల నాయకులు సంజయ్, గణేష్, రాజు, రాజేందర్, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కృషితోనే మార్కెట్ రంగంలో విప్లవాత్మక మార్పులు

**-మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మెన్

మంత్రి హరీష్‌రావు కృషితోనే సిద్దిపేట మార్కెట్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితవేణు గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో గతంలో 27 గోదాంలు ఉండగా నేడు 63 గోదాంలు ఏర్పాటు చేసి 1 లక్ష 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సరిపడా గోదాంలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతీ మార్కెట్‌లో రైతులుపండించిన ప్రతీ గింజనుకొనడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## నాగారంలో ముగిసిన ఐఎఎస్ అధికారుల శిక్షణ

**హుస్నాబాద్, నవంబర్ 4,ప్రభాతవార్త :** నాగారంగ్రామంలో ఐదు రోజులుగా జరిగిన ఐఎఎస్ అధికారుల శిక్షణ శుక్రవారం ముగిసింది. గ్రామంతో జరిగిన అబివృద్ధి పనులతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమల తీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఎఎస్ అధికారులను సర్పంచ్ బత్తుల సునీత శ్రీనివాస్,తహాశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగంలు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఎఎస్ అధికారులు మాటా్లడుతూ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని వారు అన్నారు.అనంతరం ట్రైనీ ఐఎఎస్ అధికారులకు అన్ని వసతులను సజావుగా ఏర్పాటు చేసినందున సర్పంచ్ బత్తుల సునీత శ్రీనివాస్‌లను అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,సిడిపిఓ, అగ్రికల్చర్ ఎఓ,ఎంపిటీసి, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు లాభాలు

**బెజ్జంకి, నవంబర్ 4,ప్రభాతవార్త :** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు ఆశించవచ్చని జిల్లా ఆయిల్ ఫెడ్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బెజ్జంకిలోని రైతువేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం రాయితిని అందిస్తుందన్నారు. కార్య క్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చు రాజయ్య, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంపత్,ఎంపిటిసీ ఫోరంఅధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి సంతోష్ పాల్గొన్నారు.

# అన్ని హంగులతో హుస్నాబాద్ అభివృద్ధి : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త**

అన్నిహంగులతో హుస్నాబాద్‌ను అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని 4,5,6, 16వ వార్డుల్లో టియూఎఫ్‌ఐయూడిసి నిధుల నుండి కోటిరూపాయల వ్యయంతో సిసిరోడ్లతో పాటు మురుగుకాలువల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో జరిగే అభివృద్ధిని చూసి కేంద్ర ప్రభుత్వం ఇటీవల త్వరగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో చేర్చి జాతీయ అవార్డు అందించిందని గుర్తుచేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి గత సంవత్సరం రూ. 20 కోట్లు మంజూరైతే ఈ సంవత్సరం రూ. 12 కోట్లు, జాతీయ అవార్డు వచ్చిన నేపథ్యంలో మంత్రి కేటీఆర్ రెండు కోట్ల మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానససుభాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, పెరు భాగ్యరెడ్డి, గోవింద రవి, బొజ్జ హరీష్, వాల సుప్రజ నవీన్‌రావు, బొల్లి కల్పన శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్,మండల అధ్యక్షుడు వంగ వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**పేదింటి ఆడబిడ్డకు మేనమామ సిఎం కేసీఆర్...**

పేదింటి ఆడబిడ్డలకు మేనమామ సిఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోహెడ మండలానికి చెందిన 21 మందికి రూ 2కోట్ల ఒక లక్ష 436 విలువగల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఆచప అందజేశారు.

**పేదలకు వరం సీఎం రిలీఫ్‌ఫండ్...**

పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో హుస్నాబాద్‌కు చెందిన 12 మంది గతంలో అనారోగ్యానికిగురై ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సతీష్‌కుమార్ లబ్దిదారులకు అందజేశారు.

**ఇన్సూరెన్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే...**

హుస్నాబాద్ పట్టణానికి చెందిన దొమ్మాటి మల్లేశం గతంలో విద్యుత్ షాక్‌తో మరణించగా ఆనకు విద్యుత్‌శాఖ నుండి మంజూరైన 5లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మల్లేశం బార్య రజితకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ శుక్రవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# నిధులు లేనిదే గ్రామాల అభివృద్ధి ఎలా?

**సర్పంచ్‌లు, ఎంపిటిసిలు**

**ములుగు, నవంబర్ 4 (ప్రభాతవార్త):**

మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వంటి మామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, జెడ్‌పిటిసి సభ్యురాలు నర్సంపల్లి జయమ్మఅర్జున్ గౌడ్, జిల్లా కో-ఆప్షన్‌సభ్యుడు సలీం, రైతు సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహ్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం అలీనగర్ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, కొక్కొండ సర్పంచ్ బండ్ల గణేష్‌లు మాట్లాడుతూ గత సమావేశాల్లో తమ గ్రామాల్లో విద్యుత్, మిషన్ భగీరథ నీటి సరఫరాలో నెలకొన్న సమస్యలను అధికారులకు తెలిపినా ఫలితంలేదన్నారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించకపోతే గ్రామాల్లో తమ పరిస్థితి ఏమిటని అధికారులను అడిగితే ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోతే మేము ఏమి చేయగలం అని సూటిగా సమాధానం ఇస్తున్నారని అన్నారు. ఎంపిపి లావణ్య, ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లు మాట్లాడుతూ నిధుల విషయమై జిల్లా మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసిలు హరి బాబు, నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, అశ్విత, మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారి ప్రగతి తో పాటు సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి లావణ్యఅంజన్‌గౌడ్



ఆవుకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి జగత్‌కుమార్‌రెడ్డి

## లంపిస్కిన్ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

**-జిల్లా పశు వైద్యాధికారి జగత్‌కుమార్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రభాతవార్త):**

పశువుల్లో సంక్రమిస్తున్న లంపి స్కిన్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను పశువులకు వేయించాలని సిద్దిపేట జిల్లా పశు వైద్యాధికారి జగత్‌కుమార్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో శుక్రవారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ, విజయ డెయిరీ సంయుక్త ఆధ్వర్యంలో లంపిస్కిన్ (ముద్ద వ్యాధి) నివారణకు ఉచిత టీకాలను వేసే శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి, ఉమ్మడి మెదక్ మెదక్ జిల్లా డిఎల్‌డిఎ చైర్మన్ లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల్లో సంక్రమిస్తున్న లంపిస్కిన్ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను వేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తమ పాడిపశువులను కాపాడుకోవాలన్నారు. అదేవిధంగా పాడి పశువుల్లో వచ్చే గర్భాశయ దూడల మరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 28 ఆవులు, 189 గేదెలకు లంపిస్కిన్ వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని, గర్భాశయ వ్యాధి నివారణకు 18 పశువులకు పరీక్షలు నిర్వహించి వాటికి చికిత్స చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలి లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి రమ్యరవి, విజయ డెయిరీ మేనేజర్ సిద్దేశ్వర్, డిఎల్‌డిఎ మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ భాస్కర్‌గౌడ్, విఎ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాలమిత్రలు యాదగిరి, కనకస్వామి, గౌరయ్య, సర్వర్‌ఖాన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విలేకరిపై దుర్భాషలాడినవారిపై చర్యలు తీసుకోవాలి

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో నిర్వహిస్తున్న కిషోర్ ఫార్మసీ కంపెనీ ఎండి తిరుపతిరెడ్డి జగదేవ్‌పూర్ మండల పత్రిక విలేకరి మస్కూరి జహంగీర్‌పై దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడి వ్యక్తిగతంగా దూషించడాన్ని ఖండిస్తూ శుక్రవారం మండల విలేకరులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ కంపెనీ తీసుకోవాల్సిన అనుమతుల గురించి విలేకరి ఓ పత్రికలో వ్రాయగా అతనిపై కంపెనీ యజమాని వ్యక్తిగతంగా, అమానుషంగా దుర్భాషలాడుతూ తిట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. విలేకరిపై దూషించిన తిరుపతిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామస్వామి, దోమ నర్సింలు, జహంగీర్, రామచంద్రం, బీరప్ప, కొండల్‌రెడ్డి, మనోజ్, వెంకటేషం, శివదాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చాయిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి

## అక్షరాస్యతతోనే ఆర్థిక అభివృద్ధి

**-గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుదర్శన్‌రెడ్డి**

**ములుగు, నవంబర్ 4 (ప్రభాతవార్త):**

అక్షరాస్యతను సాధించి లంచగొండితనాన్ని నిర్మూలించాల్సిన అవసరం మనందరిపై ఉందని తునికిబొల్లారం గ్రామీణ బ్యాంకు మేనేజర్ దుంబాల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ములుగు మండల పరిధిలోని అచ్చాయిపల్లి గ్రామంలో సర్పంచ్ రామచంద్రం అధ్యక్షతన ఆర్థిక స్థితిగతులపై జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పేరు రాసేవిధంగా నేర్చుకోవాలని అప్పుడే ఆర్థికంగా ఎదుగుతామని ఆయన వివరించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి పాలసీలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు వారు సంవత్సరానికి 436 బీమా పాలసీని చేయాలని, దీంతో ఏ రకంగా మృతిచెందినా రూ.2 లక్షల బీమా చెల్లిస్తామని, అలాగే ప్రధానమంత్రి సురక్షా బీమా కింద 18 నుండి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారు సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు జరిగే మరణాలకు రూ.2 లక్షల బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఎస్‌బిఐలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారి సంవత్సరానికి రూ.వెయ్యి చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 లక్షల వరకు బీమా వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్‌కుమార్, ఆడిటర్ ఆనంద్‌కుమార్, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే పోలీసు ఉద్యోగాన్ని సాధించవచ్చు : సిఐ

**దుబ్బాక, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఉద్యోగం సాధించాలని పట్టుదల, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం ఉంటే వ్యాయామ, రాత పరీక్షల్లో విజయం సాధించవచ్చని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. పోలీస్ ప్రిలిమినరీ రాత పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాలమేరకు జిల్లాలో పలు కేంద్రాల్లో దేహ దారుఢ్య శిక్షణ నిర్వహించారు. శిక్షణలో భాగంగా దుబ్బాక పట్టణంలో బి.పెడ్ కళాశాలలో ప్రిలిమినరీ రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన పోలీస్ అభ్యర్థులకు ఇస్తున్న వ్యాయామ శిక్షణను శుక్రవారం ఎస్ఐ మహేందర్‌తో కలిసి స్థానికి సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ అభ్యర్థులకు వ్యాయామ శిక్షణలో పలు సూచనలను అందించారు. ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం వ్యాయామ కసరత్తులను సాధన చేస్తూ, నిపుణులైన పీఈటీల సూచనలను పాటించినట్లయితే దేహ దారుఢ్య పరీక్షల్లో తేలికగా విజయం సాధించవచ్చన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణల్లో భాగస్వామ్యం కావాలనుకునే వారికి పోలీస్ ఉద్యోగము చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పీఈటీలు ఉన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**సిద్దిపేట అడిషనల్ డిసిపి అడ్మిన్ సందెపోగు మహేందర్**

**సిద్దిపేట ప్రబాతవార్త ప్రతినిధి**

శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో సిద్దిపేట అడిషనల్ డిసిపి అడ్మిన్ సందెపోగు మహేందర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సూచనల తో పాటు సలహాలు చికిత్సపై పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు,పోలీస్ కమిషనర్ శ్వేతల సహకారంతో విడతల వారిగా జిల్లాలోని హోంగార్డుల నుండి ఉన్నతస్థాయి అధికారులవరకు చికిత్సలు చేయడం తో పాటు రెండు సంవత్సరాల పాటు ఆరోగ్య పరిరక్షణ గురించి డాక్టర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యకళాశాల ప్రొఫెసర్ డా శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులకు బిపి, షుగర్, హార్ట్ ఎటాక్, తదితర వ్యాధుల గురించి అవగాహన కల్పించి 335 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించామన్నారు. ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులతో పాటు సిబ్బందికి రెండు సంవత్సరాల పాటు ఉచిత వైద్య సదుపాయం తదితర అంశాలపై పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బిపి,షుగర్, హార్ట్‌ఎటాక్ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నేపథ్యంలోనే సిబ్బందికి 55 రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో టెక్నాలజీ వచ్చిందని,ఈ కాలంలో ఎంత పెద్ద జబ్బు వచ్చినా దానిని నయం చేసుకోవచ్చారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా గౌతమ్,మెడికల్ కాళాశాల సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి మానససుభాష్

## కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర

**-ఎంపిపి లకావత్ మానససుభాష్**

**హుస్నాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** మండలంలోని మీర్జాపూర్, జిల్లలగడ్డ, బల్లునాయక్‌తండా, వంగరామయ్యపల్లి గ్రామాలలో శుక్రవారం ఎంపిపి లకావత్ మానససుభాష్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రంలో అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, సర్పంచ్‌లు తరాల లత మహేందర్, లావుడ్య స్వరూప లింగా నాయక్, ఇస్లావత్ రజిత, మాజీ ఎఎమ్‌సి చైర్మెన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బండి రమణరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుపతి, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, ఏఈవోలు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

హుస్నాబాద్‌లోని కస్తూరిబాయ్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు కొంటకి నళినిరవి,గోవింద రవి,పెరుక భాగ్యరెడ్డి,బొజ్జ హరీష్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

మండలంలోని చౌటపల్లి, మంచినీల్లబండ, పెద్దతండా, అంతకపేట, గొల్లకుంట, కేష్‌నాయక్‌తండా, రామవరం, ధర్మారం, నందారం, గోవర్ధనగిరి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో శుక్రవారంఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్యమంగశ్రీనివాస్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబు, ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి,ఎపిఎం శ్రీనివాస్,సిసిలు శివ, తిరుపతి, రాజు, బిఓపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**-ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్**



మాట్లాడుతున్న అరవింద్

**జగదేవ్‌పూర్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** జాతీయ నూతన విద్యావిధానం వల్ల అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, వెంటనే ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలపై సెమినార్ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరవింద్ హాజరై మాట్లాడారు. నూతన విద్యావిధానం వల్ల అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని, ఈ విద్యా విధానం అశాస్త్రీయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు నాచారం శేఖర్, మండల కార్యదర్శి పులి శివకుమార్, విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**బెజ్జంకి, నవంబర్ 4,ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చు రాజయ్య అన్నారు.శుక్రవారం బెజ్జంకి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చు రాజయ్య ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో తాళుయంత్రం,గన్నీ బ్యాగులు ఏర్పాటు చేశామని, రైతులు నూర్తి స్థాయిలో ఆరబెట్టి తాళు ఇతరత్రా గింజలు లేకుండా శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన మద్దతు ధరలను పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంపత్,ఎంపిటిసీ ఫోరం అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాధరి క్షేత్రంలో సరస్వతీ శతకం పుస్తకావిష్కరణ

**వర్గల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన సరస్వతి శతకం పుస్తకాన్ని వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రాయరావు విశ్వేశ్వరరావు వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా సంతాన మల్లికార్జున స్వామి క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ, ఆలయ పూర్వ అధ్యక్షులు దాచేపల్లి వెంకటకృష్ణ వ్యవహరించగా, కవి, అష్టావధాని ముత్యంపేట గౌరీశంకరశర్మ పుస్తక పరిచయం చేశారు. ఈ సందర్భంగా యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి మాట్లాడుతూ అమ్మవారి పేరుతో రచించిన సరస్వతీ శతకం శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆవిష్కరించడం ఎంతో సంతృప్తి కలిగిస్తుందన్నారు. కవులు, కళాకారులు, పండితులు, మేధావులను ప్రోత్సహించడం క్షేత్ర ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావన పెంపొందించే రచనలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొమ్మిడాల సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యాధరిక్షేత్రంలో సరస్వతీ శతకం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## అంతర్ జిల్లా బైక్ దొంగల అరెస్ట్

**గజ్వేల్, నవంబర్ 4 (ప్రభాతవార్త):** కొంత కాలంగా గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బైక్‌లు దొంగతనం చేయడంతో సిఐ వీరప్రసాద్ నేతృత్వంలో ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో నిఘా పెంచారు. ఇందులో భాగంగా రాయపోల్ గ్రామానికి చెందిన మహేందర్, మైలారం గ్రామానికి చెందిన బూర్గుపల్లి స్వామి అనే ఇద్దరు వ్యక్తులను అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వీరు అంతర్ జిల్లా దొంగలుగా బయటపడ్డారు. వారి వద్ద నుండి పది బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం దొంగలను గజ్వేల్ కోర్టుకు హాజరుపర్చగా కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ప్రత్యేక బృందాన్ని అభినందించారు. పట్టుకున్న వారిలో ఎస్ఐ నరేష్, కృష్ణరెడ్డి, కానిస్టేబుల్ చిందం సుభాష్, యాదగిరి, వెంకట్, రవి ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న బైక్‌లను చూపుతున్న సిఐ వీరప్రసాద్


సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## నిరుపేదల నిలకడకు సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, నవంబరు 4, ప్రభాతవార్త:** అనారోగాలకు గుర్తైన నిరుపేదలు నిలకడగా ఉండేలా సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కంజర్ల గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మెరుగైన చికిత్స కోసం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధిలో నిధుల మంజూరుకు సహకారం అందించగా బాధితుడు కార్పోరేట్ వైద్యం అందుకునేలా 1లక్ష రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందచేశారు. కార్యక్రమంలో పెద్ద కంజర్ల ఎంపిటిసి సభ్యులు వెంకట్‌రెడ్డి, చిన్న కంజర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, పెద్ద కంజరనల్ల ఉప సర్పంచ్ హరి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్‌ను ఢీకొన్న లారీ.. తప్పిన ప్రాణనష్టం


ఆగిఉన్న కంటైనర్‌ను ఢీకొన్న లారీ

**చౌటకూరు, నవంబరు 4, ప్రభాతవార్త:** ఆగి ఉన్న కంటైనర్‌ను లారీ ఢీకొన్న సంఘటన మండలంలోని 161వ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... హర్యానాకు చెందిన కంటైనర్‌లో భారత్ జోడ యాత్ర నిర్వహిస్తున్న రాహుల్ గాంధీ సభకు అవసరమైన సామాగ్రిని తీసుకుని రాగా కంటైనర్ మరమ్మత్తుకు గురికావడంతో రోడ్డు పక్కన పార్కు చేశారు. పప్పు లోడ్‌తో హైద్రాబాద్ వైపు వెళుతున్న రాజస్థాన్‌కు చెందిన మరో లారీ ఆగి ఉన్న కంటైనర్‌ను బలంగా ఢీకొంది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎవరికి ప్రాణ నష్ట కాకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

## సంస్థల సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**హుస్నాబాద్, నవంబరు4, ప్రభాతవార్త :**
ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థల సేవలను ప్రజలు వినియోగించు కోవాలని భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సొసైటీ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ముందడుకు ఆదర్శ మహిళ ఫెడరేషన్‌లో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సహకారంతో మండలంలోని ప్రజలకు ప్రభుత్వ ,ప్రభుత్వేతర సంస్థలతో ప్రజలకు సంస్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షురాలు శేషమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డి,సిడిపివో జయశ్రీ, ఐసిపిఎస్ తరుపున రాజు,పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి హెడ్ కానిస్టేబుల్ మొగిలి నాయక్,సంపత్‌తో పాటు భూమిక ప్రతినిధులు ఆశలత, వాసవి, భాగ్యలక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జనతా పార్టీ పరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకటస్వామి

**చౌడాపూర్ నవంబర్4,ప్రభాతవార్త :**
మండల కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన తెలుగు జనతా పార్టీ పెద్దంశెట్టి వెంకటేశ్వర రావు మరియు దుర్గ చిన్నగౌడ్ సారథ్యంలో తెలంగాణ తెలుగు జనతా పార్టీ పరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకటస్వామి ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకట స్వామి మాట్లాడుతూ...బహుజనుల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## బాలబాలికలకు టిడి వ్యాక్సిన్లు వేయించాలి

**శంషాబాద్ నవంబర్4,ప్రభాతవార్త :**
10 నుండి 16 సంవత్సరాల బాలబాలికలకు టిడి వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీర టి తన్విరాజు శంషాబాద్ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ...ఈ నెల ఏడవ తేది నుండి 19వ తేది వరకు టిడి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని సూ చించారు.బాలబాలికల్లో వచ్చే ధనుర్వాతము, డిప్తీరియా వ్యాధులు చూప కుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకాలు వేయించడం జరుగుతుందని తెలిపారు.పది సంవత్సరాల నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ టీకాలు వే యించాలని వారు సూచించారు.ప్రమాదకరమైన ఈ వ్యాధులు చూడకుం డా ఉండేందుకు గాను ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ సమావేశంలో ఎంపిడివో వసంత లక్ష్మి,ఎంఈఓ రామ్ రెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ దివ్య,డాక్టర్ ప్రభాకర్,పాల్గొన్నారు.

## గతంలో తొలగించిన రేషన్ కార్డుదారులకు మళ్లీ అవకాశం

**-దూడల వెంకటేష్ గౌడ్**

**శంషాబాద్ నవంబర్4,ప్రభాతవార్త :**
వివిధ కారణాల ద్వారా గతంలో రేషన్ కార్డులు రద్దు చేసిన వారికి తిరిగి మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ శంషాబాద్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ తెలిపారు.గతంలో ఉన్న నిబంధనల ప్రకారం కారులో వాహనాలు టీవిలో కలిగి ఉన్న వారికి రేషన్ కార్డులు ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అయితే మారిన పరిస్థితుల దృష్ట్యా గతంలో ఈ కారణాల ద్వారా రేషన్ కార్డులు కోల్పోయిన వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఎప్పుడు ప్రజా సంక్షేమ గురించి పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో రేషన్ కార్డులు కోల్పోయిన వారికి తిరిగి ఇవ్వాలని ఆదే శించినందున అర్హులైన వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందా లనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు వెంకటేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## బాలుడి హత్యకేసు నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

**కొడంగల్,నవంబర్ 4ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లాలో కలకలం రేపిన అభం,శుభం తెలియని బాలుడు రజాఖాన్‌ను హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలని పట్టణానికి చెందిన ముస్లీం సోదరులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మున్సిపాలిటీ పరిధిలో గత శనివారం బాలుడిని కర్క శంగా హత్య చేయడం బాధకర మన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


శివంపేటలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిసిబి చైర్మన్ సరోజ సంజీవయ్య

**నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ప్రతి మండల కేంద్రాల్లో నాలుగైదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించారన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం మంచి వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌కు రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున ప్రభుత్వం కేటాయించిందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం పొల్లు లేకుండా తీసుకు వచ్చి విక్రయించాలని అన్నారు.కాగా కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిందర్‌నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సిద్ధు, మండల పార్టీ ఉపాధ్యాక్షులు నర్సింలు, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామ పెద్దలు నాగిరెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### శివంపేటలో..

**చౌటకూరు, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేటలో సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని డిసిబి చైర్మన్ సరోజ సంజీవయ్య ప్రారంభించారు. సరోజ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే తాము ఆరు గాలం కష్టించి పండించిన ధా న్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


గుంతమయమైన కానుకుంట రోడ్డు దుస్థితి

## గుంతల మయంగా కానుకుంట రోడ్డు

**గుమ్మడిదల, నవంబర్ 4, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కేంద్రానికి మార్గం సుమారు 7 గ్రామాలను కలుపుతూ 6 కిలోమీటర్ల మేర ఉన్న కానుకుంట గుమ్మడిదల రోడ్డు గుంతల మయంగా ఏర్పనడి ఏళ్ల గడ్తున్న పట్టించుకునే నాథుడు లేక వాహదారులు నరకయాతన నిత్యం మరో మార్గం లేక అనుభవిస్తున్నారు. అధికారులు నాయకులు చూసిచూడనట్టుగా వివరిస్తున్నారనీ ఏడు గ్రామ ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. అధికారులను నాయకులను గ్రామస్తులు అడుగుతే గత ఆరు సంవత్సరాల నుండి ఉండవాల్సిన రహదారి వేయడానికి అనుమతులు వచ్చాయంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెలగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మధ్య కాలంలోనే బిజెపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ సమక్షంలో రిలే నిరాహార దీక్ష చేసిన ఫలితం శూన్యం అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నా నాయకులకు ఈ రోడ్డు దుస్థితి కనపడడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. గుమ్మడిదల నుండి మేడ్చల్‌కు చాల దగ్గరి దారి కావడంతో చాల గ్రామ ప్రజలు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఈ మార్గం గుండా నిత్యం పరిశ్రమ వారు ఏడు గ్రామాల ప్రజలు, నాయకులు నిత్యం ప్రయాణిస్తుంటారు. వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు గాయాలైన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఇకనైనా స్థానిక నాయకులు పట్టించుకోని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి గుమ్మడిదల నుండి కానుకుంట వరకు ఉన్న రోడ్డు దుస్థితిని సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని వాహన ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## ఆర్‌విఎం ఆసుపత్రిలో యూరాలజిస్ట్ వైద్యులచే జాతీయ సదస్సు

**-ఆధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలకు వైద్యరంగం శ్రీకారం**
**-ఆర్‌విఎం ట్రస్టు, సదస్సు చైర్మన్ డాక్టర్ యాకయ్య**



జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభిస్తున్న దృశ్యం

**ములుగు, నవంబర్ 4 (ప్రభాతవార్త):** ఆర్‌విఎం ఆసుపత్రి కళాశాల పరిశోధన సంస్థలో యూరాలజీపై జాతీయ సదస్సు నిర్వహించారు. నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉంచాలన్నదే సదస్సు ముఖ్య ఉద్దేశం అని ఆర్‌విఎం ట్రస్టు, సదస్సు చైర్మన్ డాక్టర్ యాకయ్య పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలకు వైద్య రంగం శ్రీకారం చుట్టగా నిష్ణాతులైన 450 మంది ప్రముఖ వైద్యులచే జాతీయ సదస్సును శుక్రవారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి గ్రామ సమీపంలో గల ఆర్‌విఎం ఆసుపత్రి, కళాశాల పరిశోధన సంస్థలో యూరాలజీపై ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ యాకయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రహూఫ్, జాతీయ సెమినార్ అధ్యక్షుడు డాక్టర్ పురుషోత్తంరావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లికార్జున్, కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ భగవాన్‌లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో నూతన ఒరవడికి కార్యరూపందాల్చే క్రమంలో ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్యులు పాల్గొంటుండగా ఆధునిక సంకేతిక పరిజ్ఞానంతో శస్త్ర చికిత్సల పద్దతులు, విధివిధానాలపై దేశంలోనే అనుభవజ్ఞులైన వైద్యుల సమక్షంలో చర్చలు జరుగనున్నట్లు చెప్పారు. ప్రత్యక్షంగా యూరాలజీ సర్జరీలు జరుగనుండగా, ఆధునిక పద్దతిలో వివిధ ప్రాంతాల వైద్యుల సమక్షంలో నిర్వహించిన 10 నూతన పద్దతిలో సర్జరీలను ఈ సదస్సులో వైద్యులు తిలకించినట్లు చెప్పారు. లేజర్, ల్యాప్రోస్కోపిక్ విధానంతో యూరాలజీ అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు, ప్రక్టీస్ చేస్తున్న యూరాలజిస్టులకు ఈ సెమెనార్ వరంలాంటిదని వారు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజలకు మెరుగైన నాణ్య మైన వైద్యం అందించేందుకు ఈ సెమెనార్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బందెప్ప,నాణ్యానాయక్‌ల మృతి తీరని లోటు

**బొంరాస్‌పేట్,నవంబర్ 4ప్రభాతవార్త**
ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధా న కార్యదర్శి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బందెప్ప,నాణ్యానాయక్‌ల మృతి ఉపాధ్యాయలోకానికి తీరని లోటని ఎంఈఓ రాంరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని బొట్లోనితండా ఆశ్రమ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీ ఎఫ్ సంఘం నాయకులు మాట్లాడుతు సంఘం నిర్మాణంలో భాగంగా గతనెల 30న వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశానికి హజరై తిరుగు ప్రయాణంలో మరణించడం విచారకరమన్నారు.వారి సేవలు మరువలేని వని కొనియాడారు.వారి ఆశయ సాధనలో మనమంతా ముందుండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు రాజశేఖ ర్,గౌరారం గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్,కార్యదర్శి నరేందర్‌గౌ డ్,టీయూపీఎస్ బాకారం చంద్రశేఖర్, అనితాభాయి, శ్రీహరిరెడ్డి, మల్ల ప్ప, శరణప్ప, విక్రంసింగ్,ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సూర్యనాయక్, టీజేసీ జాన్ ప్రవీణ్‌కుమార్(బాబన్న) తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిగూడలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**షాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :**
యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ సద రు ఉత్సవాలని, యాదవులకు ఈ సదరు ఉత్సవం లక్ష్మిపూజ లాంటిదని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. గురువారం రాత్రి మండల పరిధిలోని కుమ్మ రిగూడ గ్రామంలో సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, షాబాద్ జడ్పీ టీసీ పట్నం అవినాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యాదవులకు ఈ సదరు ఉత్సవం లక్ష్మిపూజ లాంటిదన్నారు. నాయకులు కోట్ల మహేందర్, నక్క శ్రీనివాస్‌గౌడ్, కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.


సరస్వతీ శతకం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## శంకరనారాయణ సరస్వతీ శతకం ఆవిష్కరణ

**వర్గల్ నవంబర్4,ప్రభాతవార్త :** తెలుగునాట హాస్యాన్ని పండిస్తున్న వాళ్లల్లో అగ్రగణ్యుడు హాస్యబ్రహ్మ శంకరనారాయణ అని వర్గల్ శ్రీ విద్యాసరస్వతి ఆలయ వ్యవస్థాపకులు,ముఖ్యఅతిథి శ్రీ యాయవరం చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి ప్రశంసించారు. వర్గల్ సరస్వతీ ఆలయంలో హాస్యబ్రహ్మ శంకరానారాయణ రచించిన సరస్వతీ శతకం గ్రంధాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు.అనేక దేశాల్లో హాస్యావధానాలు చేసిన శంకరనారాయణ గతంలో ఆలయంలో రెండుసార్లు హాస్యావధానాలు చేసి అందరినీ కడుపుబ్బ నవ్వించారని అన్నారు.ఇప్పుడు ప్రత్యేకించి సర్వస్వతీ అమ్మవారి మీద శతకం రాసి ఇదే ఆలయంలో ఆవిష్కరించడం ఆనందాయకం అన్నారు.ఈ కార్యక్రమానికి పాటల రచయిత,స్వరకర్త రాయారావు, విశ్వేశ్వర్‌రావు,అధ్యక్షత వహించారు.అమ్మవారి ఉపాసకులు,శ్రీ విజయదుర్గా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చెప్పెల హరినాథ్ శర్మ మాట్లాడుతూ...గతంలో సిద్దిపేటలో జరిగిన హాస్యావధానంలో పృచ్ఛకుడిగా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.సరస్వతీ ఆలయం కో చైర్మన్ దాచేపల్లి వెంకటకృష్ణారావు,సీనియర్ పాత్రికేయులు బండారు రాంప్రసాద్ రావు ప్రసగించి శంకరనారాయణను ప్రశంసించారు.ప్రముఖ అవధాని ముత్యంపేల గౌరీశంకర శర్మ ఈ పుస్తకంలోని అనేక పద్యాలను చదివి వాటిలోని అతర్థాన్ని వివరించి చెప్పారు.

## అలనాటి కళలను కాపాడుకుందాం... ఎమ్మెల్యే

**గుమ్మడిదల, నవంబర్ 4, ప్రభాతవార్త:** శిశు వేప్తి పశు వేప్తి వేప్తి గానం రసం తెలంగాణ కళల ఖజానా కులకళలకు పుట్టినిట్లు మన తెలంగాణ ఇలాంటి తెలంగాణ ప్రాంతంలో ప్రాచీన కళలకు ఓ ప్రాదాన్యత ఇవ్వాలని కళా హృదయంతో గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో నిర్వహజంచ బోయే శ్రీ రేణుకా ఎల్లమ్మదేవి వీది భాగవతం నిర్వహించుటకై 40 వేల రూపాలయు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశానుసారం గూడెం మధుసూధన్‌రెడ్డి నిర్వాహకులకు 40 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రాచీన కళలు అంతరించి పోకూడదని వృత్తికళలు కుల కళలు సింధు యక్షగానం కోలాట భజన కీర్తనలు తత్వాలు బోధనలు అత్యంత భక్తి శ్రద్ధలతో త్రేతా యుగం కృతాయుగం దేవతల చరిత్రను ద్వాపరయుగం కలియుగం రాజుల చరిత్రను కథ అంశంగా గ్రామీణ యాస భాషాలతో ముఖాన రంగులు వేసి తీరొక్క వేషాలు వేసి పాత్ర సన్నివేశాలతో భుజ కిరీటాలు ధగధగ మెరియగా రాజు వేషం చలికత్తె వేషం మంత్రి వేషం కట్టి కథాంశాన్ని ఆదితాళం జుల్వ తాళం ఆట తాళం త్రిపుట తాళం పద్య రూపకంలో మద్దేల తబల తాళాలు ఆర్మోనియంవంటి వాయిద్య పరికరాలతో దురర్వలేస్తే పాట రూపంలో వచ కావ్యరూపకంలో సామాన్య ప్రజలకు పైతం అర్థయ్యే తీరు గ్రామీణ ప్రాంతాల్లో కళారూపాలనను ప్రదర్శించే వారిని కాపాడుకోవాలని ప్రాచీన కళలను బ్రతికించు కోవాలని కళా హృదయంతో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో ఈ నెల 15వ తేదీన ప్రదర్శించబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వీధి భాగవత కార్యక్రమానికి గురువారం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఎలక్ట్రానిక్ ఆధునిక సమాజంలో అంతరించి పోతున్న గ్రామీణ కళల సంరక్షణకై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

## ఆలయంలో సామూహిక భగవద్గీత పారాయణం


ఆలయంలో సామూహిక భగవద్గీత పారాయణం చేస్తున్న మహిళలు

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పాండురంగ వీధిలో కొలువున్న శ్రీ రుక్మిణి పాండు రంగ సహిత ఉమ మహేవ్వర స్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కోలాహలంగా మారింది. ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం, మహా హారతి పూజా కారర్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతం మహిళలు సామూహిక భగవద్గీత పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజ్‌గోపాల్, సంఘం కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### నేడు గోపాల కాడ పల్లకి సేవ

కార్తీక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తారీఖున ఆలయంలో ఉదయం గోపాల కాడ పల్లకి సేవ, మధ్యాహ్నం మహా హారతి, అన్న ప్రసాదం, సాయంత్రం స్వామి వారికి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని బెజుగం రాజ్‌గోపాల్ సూచించారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక చేయడంలో వివక్ష చూపుతున్న అధికారులు

**శంకర్‌పల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :**
ఉత్తమ గ్రామ పంచాయతీగా శంకర్‌పల్లి మండలం పొద్దటూర్ గ్రామాన్ని ఎంపిక చేయడంలో మండల అధికారులు వివక్ష చూపుతున్నారని శంక ర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, పొద్దటూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల సర్వసభ్య సమా వేశం జరిగి అనంతరం శంకర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ... పొద్ద టూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామం లోని 900 ఇండ్లకు కరెంట్ స్తంబాలు కల్పించి వాటికి లైట్లు బిగించామ న్నారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం, వాడుకునేందుకు నల్లాలు బిగిం చడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. పొద్దటూర్ పెద్ద చెరువుకు దాతల సహాయంతో నీటి కాలువను రూ.50 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. దీంతో పెద్ద చెరువులో పుష్కలంగా నీరు చేరాయన్నారు. ప్రభుత్వం గ్రామానికి లక్ష రూపాయాలు కేటాయిస్తే అందులో 2లక్షలు కలిపి అభివృద్ధి పనులు గ్రామంలో చేశానన్నారు.


రోగులకు మందుల కిట్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్ల దృశ్యం

## రోగులకు మందుల కిట్ల పంపిణీ

**కంది, నవంబరు 4, ప్రభాతవార్త:** ఉన్నతమైన జీవనానికి ఆరోగ్యకరమైన అలవాట్లు అవసరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. శుక్రవారం నాన్ కమ్యూనికేషన్ డిసీజ్ (ఎన్‌సిడి) మందుల కిట్‌ల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆస్పత్రి పరిధిలోని ఆయా గ్రామాల్లో బిపి, డయామెటిక్, క్యాన్సర్ వ్యాధులతో అవస్థలు పడుతున్న వారికి ప్రభుత్వం నెలవారిగా అవసరమైన మందుల కిట్‌లను పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో బాగంగా శుక్రవారం ఆస్పత్రి వైద్యులు రోగులకు కిట్‌లను పంపిణి చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నవీన్‌కుమార్, డాక్టర్ అశీతోష్, డాక్టర్ ప్రశాంత్‌గౌడ్, మీన్ సనా ఉల్ హాఖ్, యం ప్రసూన, జెవి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి తహసీల్దార్‌గా విజయ్‌కుమార్

**సంగారెడ్డి టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తహసీల్దార్‌గా విజయ్‌కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అమీన్‌పూర్ మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన విజయ్‌కుమార్‌ను అధికారులు సంగారెడ్డికి బదిలీ చేశారు. బాధ్యతలు తహసీల్దార్‌గా స్వీకరించిన తహసీల్దార్‌ను కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానని తహసీల్దార్ విజయ్‌కుమార్ వివరించారు.

## గీతంలో ఎం ఫార్మశీ అడ్మిషన్లకు అనుమతి

**-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్**

**పటాన్‌చెరువు, నవంబరు 4, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 2022-23విద్యా సంవత్సరం నుంచి ఎం. ఫార్మశీ కోర్సుల నిర్వహణకు ఫార్మశీ కౌన్సిల్ అనుమతి మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మాస్యూటిక్స్, ఫార్మాసూటికల్ అనలాలిసిస్ వంటి ఎం. ఫార్మశీ కోర్సులలో ప్రవేశానికి విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎం.ఫార్మశీలో ప్రవేశాల కొరకు గీతం నిర్వహించే అఖిల భారత పరీక్ష (గాట్-పీజీపీ)లో అర్హత సాధించాల్సి ఉంటుందన్నారు. జీపాట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు నెలకు 12వేల 500 స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కొరకు 08455-221401/402 లేదా 9542424256/59లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ వివరించారు.

## తహసీల్దార్‌కు ఘనంగా వీడ్కోలు


తహసీల్దార్‌కు వీడ్కోలు పలుకుతున్న నాయకుల దృశ్యం

**పుల్కల్, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలో 20 నెలల పాటు తహసీల్దార్‌గా విధులు నిర్వహించి పటాన్‌చెరువు మండలానికి బదిలీ అయిన పరమేశ్వర్‌ను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్భంగా ఆత్మ కమిటి డైరెక్టర్ చిట్టపు వీరారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పెద్దారెడ్డిపేట సుభాష్‌చందర్‌లు కొనియాడారు. శుక్రవారం తహసీల్ కార్యాలయంలో పరమేశ్వర్‌ను శాలువాతో సన్మానించి మండలాని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** మండలంలోని తోర్నాల్ గ్రామానికి చెందిన అన్నదుర్ మల్లప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మల్లప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి రైతు భీమా అందించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామి చేశారు. కార్యక్రమంలోఎంపిపి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, ఎస్సీ, ఎస్టీ జిల్లా మాజీ విజిలెన్స్ మానిటరింగన కమిటి సభ్యులు రవీందర్ నాయక్, సర్పంచ్ శివలింగప్ప, ఉప సర్పంచ్ మోసీన్ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం కావాలి

**షాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :**
సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి రైతు లందరూ సంఘటితం అవుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతుల కు లక్ష రూపాయాల రుణమాఫీ, పంటల బీమా, ధరణిలో జరిగిన పొరపా ట్లను ప్రభుత్వమే సరిదిద్దాలన్నారు. నవంబర్ 13న హైదరాబాద్‌లో తలపెట్టిన శక్తి ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి రైతులు భారీగా తరలి రావాలన్నారు.